

సాక్షి
పల్నాడు
సోమవారం ı 30 ı డిసెంబర్ ı 2024



ధనుర్మాస పూజలు

సత్తెనపల్లి: ధనుర్మాసం సందర్భంగా స్థానిక రామాలయం శ్రీదేవి భూదేవి సమేత కల్యాణ వేంకటేశ్వరస్వామి గుడిలో ఆదివారం శ్రీవారికి మత్స్య అలంకరణ చేపట్టి పూజలు చేశారు.



సాగర్ నీటిమట్టం

విజయపురిసౌత్: నాగార్జునసాగర్ జలాశయ నీటిమట్టం ఆది వారం 572.30 అడుగుల వద్ద ఉంది. జలాశయం నుంచి కుడికాలువకు 7,578 క్యూసెక్కులు వదిలారు.

మహానందీశ్వరునికి అభిషేకాలు



నరసరావుపేట రూరల్: కోటప్ప కొండ త్రికోటేశ్వర స్వామి ఆలయం లోని మహా నందీ శ్వరునికి ఆది వారం పంచామృ త సహిత విశేష ద్రవ్యాలతో ప్రదోషకాల అభిషే కాలు నిర్వహించారు.

న్యూస్‌రీల్

సీఎం పర్యటన షెడ్యూల్

నరసరావుపేట: ఈనెల 31న నియోజకవర్గం లోని యల్లమంద గ్రామంలో పింఛన్ల పం పిణీ కార్యక్రమంలో పాల్గొననున్న ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు పర్యటన షెడ్యూలు వివరాలు ఇలా ఉన్నాయి. ఉదయం 10.30 గంటలకు ఉండ వల్లి నివాసం నుంచి పల్నాడు జిల్లాకు సీఎం బయలుదేరుతారు. 10.50 గంటలకు నరస రావుపేట మండలం యల్లమంద గ్రామానికి చేరుకుంటారు. 11 గంటల నుంచి 11.30 వరకు లబ్ధిదారులకు పింఛన్లు పంపిణీ చేస్తారు. 11.35 గంటల నుంచి 12.35 వరకు లబ్ధిదారులతో ముచ్చటిస్తారు. మధ్యాహ్నం 12.40 గంటల నుంచి 1 గంట వరకు జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధు లతో సమావేశమవుతారు. 1.45 గంటలకు కోటప్పకొండ త్రికోటేశ్వరస్వామిని దర్శించు కుంటారు. 2.55 గంటలకు ఉండవల్లి నివాసానికి చేరుకుంటారు.

ప్రజా సమస్యల పరిష్కార వేదిక రద్దు

జిల్లా కలెక్టర్, ఎస్పీలు

నరసరావుపేట: జిల్లా కలెక్టరేట్, పోలీసు కార్యాలయాల్లో సోమవారం నిర్వహించే ప్రజా సమస్యల పరిష్కార వేదికలను ముఖ్యమంత్రి పర్యటనను దృష్టిలో పెట్టుకొని రద్దు చేసినట్లు కలెక్టర్ పి.అరుణ్‌బాబు, ఎస్పీ కంచి శ్రీనివాస రావు ఆదివారం వేర్వేరు ప్రకటనల్లో పేర్కొ న్నారు. జిల్లా ప్రజలు గమనించాలని వారు కోరారు.

దుర్గమ్మకు కానుకగా 3 కిలోల వెండి



విజయవాడ: ఇంద్రకీలాద్రిపై కొలువై ఉన్న దుర్గమ్మకు వినుకొండకు చెందిన భక్తులు ఆదివారం 3 కిలోల వెండిని కానుకగా సమ ర్పించారు. పల్నాడు జిల్లా వినుకొండకు చెం దిన ఎంవీ ఫణీంద్ర కుటుంబం అమ్మవారిని దర్శించుకునేందుకు ఇంద్రకీలాద్రికి విచ్చేసిం ది. ఆలయ ఈవో కేఎస్ రామరావును కలిసి 3 కేజీల వెండి బార్ల(ఐదు)ను అందజేశారు. అధికారులు దాతలకు ఆలయ మర్యాదలతో అమ్మవారి దర్శనం కల్పించారు. వేద పండితుల ఆశీర్వచనం అనంతరం, ఆలయ అధికారులు అమ్మవారి చిత్రపటం, ప్రసా దాలు, శేషవస్త్రాలను బహూకరించారు.

అమరేశ్వరునికి లక్ష బిల్వార్చన



అమరావతి: అమరే శ్వరాలయంలో ఆది వారం దాతల సహ కారంతో స్వామికి లక్షబిల్వార్చనను ఆలయ అర్చకులు, వేద పండితులు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. తొలుత మహాన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకాన్ని చేశారు. ఆలయ అర్చకులు స్వామికి విశేష అలంకరణ చేసి సహస్రనామాలతో రుత్విక్కులు అమరేశ్వ రునికి లక్ష బిల్వ దళార్చన నిర్వహించారు. బాలచాముండేశ్వరిదేవి అమ్మవారికి లక్ష కుంకుమార్చన చేశారు.

త్రికోటేశ్వరుడి సన్నిధిలో అధికారులు



నరసరావుపేట రూరల్: కోటప్పకొండ శ్రీ త్రికో టేశ్వర స్వామిని దేవదాయ శాఖ కార్యదర్శి సత్యనారాయణ, కలెక్టర్ పి.అరుణ్‌బాబు, ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు ఆదివారం దర్శించుకున్నారు. ఆలయానికి చేరుకున్న అధికారులు, ప్రజాప్రతినిధులకు అర్చకులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహిం చి తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈనెల 31న సీఎం చంద్రబాబు కోటప్పకొండలో చేపట్టే పర్యటన ఏర్పాట్లపై దేవదాయ శాఖ కార్యదర్శి సత్యనారాయణ అధికారులతో సమీక్షించారు.

సాగునీటి సమాచారం

తాడేపల్లిరూరల్ (దుగ్గిరాల): కృష్ణా పశ్చిమ ప్రధాన కాలువకు సీతానగరం వద్ద ఆదివారం 1616 క్యూసెక్కులు వదిలారు. తూర్పు కెనాల్‌కు 98, నిజాంపట్నం కాలువకు 69, కొమ్మ మూరు కాలువకు 1217 క్యూసెక్కులు వదిలారు.

సంక్షేమ యజ్ఞం

గ్రహ 'కూటమి భఘ్నం'

సుఖదుఃఖాల సమ్మేళనం

- రేపటితో ముగియనున్న 2024 సంవత్సరం
- ఏడాది ప్రారంభంలో వైఎస్సార్ సీపీ ప్రభుత్వ హయాంలో సంక్షేమ సంక్రాంతి
- పేద, మధ్య తరగతి కుటుంబాలకు ఆసరాగా నిలిచిన పథకాలు
- కూటమి ప్రభుత్వ ఏర్పాటుతో మొదలైన గ్రహణం
- నిలిచిన సంక్షేమ కార్యక్రమాలు
- సూపర్ సిక్స్ ఊసెత్తని చంద్రబాబు
- ప్రజల కొనుగోలు శక్తి తగ్గి డీలాపడిన వ్యాపారాలు
- 2024లో సంక్షేమ కార్యక్రమాల రౌండప్



సంవత్సరారంభంలో : రెంటచింతలలో పెరిగిన రూ.3వేలు పింఛన్ పంపిణీ చేస్తున్న అప్పటి ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి (ఫైల్)



సంవత్సరాంతంలో : అన్నదాతా సుఖీభవ అమలు కోరుతూ నిరసన ప్రదర్శన చేస్తున్న వైఎస్సార్ సీపీ నేతలను బారికేడ్లు పెట్టి అడ్డుకుంటున్న పోలీసులు (ఫైల్)

సాక్షి, నరసరావుపేట: ఈ సంవత్సరం చరిత్ర పుటల్లోకెక్కే చివరి అంకానికి చేరుకుంది. మరో 36 గంటల్లో 2024 ముగియనుంది. ఈ ఏడాది ఆరం భంలో సంక్షేమ సంక్రాంతి కాంతులు వెదజల్లింది. ప్రభుత్వం నుంచి రూ.వందల కోట్లు లబ్ధిదారుల ఖాతాల్లో జమ కావడంతో ప్రజల కొనుగోలు శక్తి పెరిగింది. ఫలితంగా పేద, మధ్య తరగతి ప్రజలు ఆనందంగా పెద్ద పండగ జరుపుకున్నారు. చిన్న, మధ్యతరహా వ్యాపారాలు లాభాలతో కళకళలా డాయి. మే వరకు ప్రజోపయోగ పాలన కొనసాగిం ది. ఐదేళ్లుగా ఇదే ఒరవడి కొనసాగడంతో ఏ దేవు డికి కన్నుకుట్టిందో.. సంక్షేమ సర్కారుగా మన్న నలు పొందిన వైఎస్సార్ సీపీ ప్రభుత్వం అధికారా నికి దూరమైంది. మోసాల కూటమి గద్దెనెక్కింది. ద్వితీయార్థం నుంచి సంక్షేమ యజ్ఞాన్ని భగ్నం చేసింది. పథకాలన్నింటినీ అటకెక్కించింది. తీవ్ర సంక్షోభంలో రాష్ట్రం కూరుకుపోయింది. కూటమి సర్కారు ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను అమలు చేయకపోవడంతో పేదల చేతుల్లో ధన ప్రవాహం తగ్గి చిన్న చిన్న అవసరాలూ వాయిదా వేసుకొనే దుస్థితి నెలకొంది. దీంతో వ్యాపారాలు డీలాపడ్డాయని దుకాణదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

ఈ ఏడాది వైఎస్సార్ సీపీ హయాంలో జిల్లాలో అమలైన కొన్ని పథకాలు

- జనవరి 1న వైఎస్సార్ పింఛన్ కానుక నగదు రూ.2,750 నుంచి రూ.3,000కు పెరిగింది.
- జనవరి 4న ద్వైవార్షిక లబ్ధి ద్వారా 2,785 మందికి రూ.4,18,49,318 జమైంది.
- జనవరి 12న జగనన్న తోడు పథకం ద్వారా 16,229 మందికి రూ.17.17 కోట్ల లబ్ధి చేకూరింది.
- జనవరి 24న వైఎస్సార్ ఆసరా పథకం ద్వారా 2,97,127 మందికి నాలుగో విడత రుణమాఫీ మొత్తం రూ.236.7 కోట్లు జమైంది.
- ఫిబ్రవరి 29న వైఎస్సార్ రైతు భరోసా పథకం ద్వారా మూడో విడత 2,80,181 మందికి రూ.56.51 కోట్లు జమైంది.
- మార్చి 2న జగనన్న విద్యాదీవెన పథకం ద్వారా 34,652 మందికి రూ.56.51 కోట్ల లబ్ధి చేకూరింది.
- మార్చి 6న మిచాంగ్ తుఫాన్ వల్ల నష్టపోయిన 5,897 మందికి రూ.4.89 కోట్లు అందింది.
- మార్చి 7న వైఎస్సార్ చేయూత పథకం ద్వారా 96,862 మందికి రూ.181.61 కోట్లు జమైంది.
- మార్చి14న ఈబీసీ నేస్తం ద్వారా 33,368 మందికి రూ.50.52 కోట్లు లబ్ధి చేకూరింది.

గత ఐదేళ్లలో రైతు భరోసా, అమ్మఒడి లబ్ధి

పథకం	లబ్ధి మొత్తం
వైఎస్సార్ రైతు భరోసా	రూ.1,738.58 కోట్లు
అమ్మఒడి	రూ.977.45 కోట్లు

సూపర్ సిక్స్ ఊసెత్తని కూటమి సర్కారు

ఎన్నికల ముందు అధికారంలోకి వస్తే సూపర్–6 పథకాలను అమలు చేస్తామని చంద్రబాబు నాయక త్వంలోని కూటమి పార్టీలు ఊరూవాడా తిరిగి ఊద రగొట్టాయి. ఏ పథకం ద్వారా ఎవరికి లబ్ధి కలుగు తుందో గొంతుచించుకుని చెప్పాయి. పల్నాడు జిల్లాలోని ప్రతి కూటమి ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులు మీడియాకు ప్రత్యేక ఇంటర్వ్యూలు ఇచ్చి ప్రజలను నమ్మించారు. టీడీపీ అధినేత చంద్రబాబు పెదకూర పాడు, సత్తెనపల్లి, పిడుగురాళ్లలో పర్యటించి సం పద సృష్టించి అన్ని పథకాలనూ అమలుచేస్తామని భరోసానిచ్చారు. కపట బాబు మోసపూరిత హామీ లు నిజమని నమ్మిన ప్రజలు బాబు అండ్ కోకు అధి కారం అప్పగించారు. తీరా పీఠం ఎక్కి ఆరు నెలలు పూర్తయినా చంద్రబాబు సూపర్–6 పథకాలను అమలు చేయలేదు. మరోమారు తన దుర్బుద్ధి ప్రద ర్శించారు. ప్రజలను నట్టేట ముంచారు. ఫలితంగా ఇప్పుడు పేద, మధ్య తరగతి ప్రజలు చేతిలో డబ్బులు లేక అల్లాడుతున్నారు. ఆకలికేకలతో అలమటిస్తున్నారు. వ్యాపారాలూ దెబ్బతిన్నాయి.

ప్రజల పక్షాన వైఎస్సార్ సీపీ

అధికారంలో ఉండగా గత ఐదేళ్లు పేదలకు సంక్షేమ ఫలాలు అందించిన వైఎస్సార్ సీపీ 2024 ద్వితీ యార్థం నుంచి ప్రజల పక్షాన వారి సమస్యల పట్ల పోరాటాలు చేస్తోంది. కూటమి ప్రభుత్వ దౌర్జన్యా లను ఎదుర్కొంటూనే ప్రజలకు అండగా నిలిచింది. కూటమి ఇచ్చిన హామీలు అమలు చేయాలని డిమాండ్ చేస్తూ పోరుబాట పట్టింది. ఈ నెల 13న రైతులకు అన్నదాతా సుఖీభవ ద్వారా ఇస్తామన్న రూ.20 వేలను వెంటనే ఇవ్వాలని కలెక్టరేట్ల వద్ద నిరసన ప్రదర్శనలు నిర్వహించింది. అధికారులకు వినతిపత్రం అందజేసింది. ఈనెల 27న పెంచిన కరెంట్ బిల్లులకు వ్యతిరేకంగా నియోజకవర్గ కేంద్రాల్లో నిరసన ప్రదర్శనలు నిర్వహించింది. విద్యుత్ అధికారులకు వినతిపత్రాలు అందించింది.

కూటమి తూట్లు పొడిచిన హామీలు

అన్నదాతా సుఖీభవ : ఏటా రూ.20,000
జిల్లాలో రైతులు : 2,80,181
జమ కావాల్సిన మొత్తం : రూ.560.36 కోట్లు

తల్లికి వందనం : ఏటా రూ.15,000
జిల్లాలో విద్యార్థులు : 3,23,711
జమ కావాల్సిన మొత్తం : రూ.485.56 కోట్లు

నిరుద్యోగ భృతి : నెలకు రూ.3వేలు
జిల్లాలో నిరుద్యోగులు అంచనా: 6.51 లక్షలు
నెలకు జమకావాల్సిన మొత్తం : రూ.195.48 కోట్లు
ఆరునెలలుగా కూటమి బకాయిపడిన మొత్తం : రూ.1,172.8 కోట్లు

మహాలక్ష్మి పథకం
మహిళకు నెలకు రూ.1500
జిల్లాలో మహిళలు : 7,80,538 మంది
నెలకు జమ కావాల్సిన మొత్తం : రూ. 117.08 కోట్లు

మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం
జిల్లాలో ప్రయాణం చేసే మహిళలు : 10,92,752
ఏడాదికి ఉచిత ప్రయాణం ద్వారా కలిగే లబ్ధి (అంచనా) : రూ.146 కోట్లు

జాతీయ ఫ్లోర్‌బాల్ చాంపియన్‌షిప్ ప్రారంభం

- 14 రాష్ట్రాల నుంచి 300మంది క్రీడాకారులు
- ఈనెల 31 వరకు పోటీలు



ప్రారంభ కార్యక్రమంలో పాల్గొన్న ఫ్లోర్ బాల్ ఫెడరేషన్ వైస్ చైర్మన్ దీపేంద్ర ఆర్య తదితరులు

నరసరావుపేటరూరల్: జాతీయస్థాయి 18వ అండ ర్–12, అండర్–18 బాల, బాలికల ఫ్లోర్ బాల్ చాం పియన్ షిప్ పోటీలు కే–రిడ్జ్ ఇంటర్నేషనల్ స్కూ ల్‌లో ఆదివారం ప్రారంభమయ్యాయి. ఈనెల 31 వరకు జరగనున్న పోటీలలో 14 రాష్ట్రాల నుంచి 300 మంది క్రీడాకారులు పాల్గొంటున్నారు. పోటీల ప్రారంభ కార్యక్రమంలో ముఖ్యఅతిథు లుగా ఇండియన్ ఫ్లోర్ బాల్ ఫెడరేషన్ వైస్ చైర్మన్ దీపేంద్ర అర్య, కే–రిడ్జ్ స్కూల్ చైర్మన్ నాతాని వెంక టేశ్వర్లు, ఫ్లోర్ బాల్ ఇండియా పరిశీలకుడు పంకజ్, ఫెడరేషన్ జాయింట్ సెక్రటరీ ఫ్రీజోజాన్, స్కూల్ డైరెక్టర్ కోమటనేని నాసరయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఫెడరేషన్ వైస్ చైర్మన్ దీపేంద్ర ఆర్య మాట్లాడుతూ జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో మంచి విజయాలు సాధించి దేశానికి పేరుప్ర ఖ్యాతులు తీసుకురావాలని తెలిపారు.

ఉత్సాహంగా పోటీలు

పోటీల ప్రారంభ మ్యాచ్ ఢిల్లీ, ఛత్తీస్‌గఢ్ మధ్య జరి గింది. ఈ మ్యాచ్‌లో ఛత్తీస్‌గఢ్ 5–0 తేడాతో ఢిల్లీపై విజయం సాధించింది. రెండో మ్యాచ్‌లో బిహార్, ఆంధ్రప్రదేశ్ జట్లు తలపడగా బిహార్ 6–0 తేడాతో గెలుపొందింది. మూడో మ్యాచ్‌లో తమిళనాడు 3–0 తేడాతో కర్ణాటక జట్టును ఓడించింది.

బహిరంగ ప్రదేశాల్లో వేడుకలకు అనుమతి లేదు

- పోలీసు నిబంధనలు పాటించాలని జిల్లా ప్రజలకు విజ్ఞప్తి
- ఆ రోజున పోలీసు యాక్ట్ 30 అమలు చేస్తాం
- లౌడు స్పీకర్లు, మ్యూజిక్స్ సిస్టమ్‌లకు ముందస్తు పోలీసుల అనుమతి తీసుకోవాలి



మాట్లాడుతున్న జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు

నరసరావుపేట: జిల్లాలో ఈనెల 31వ తేదీన పోలీసు యాక్ట్ 30 అమలులో ఉన్నందున నూతన సంవత్సర వేడుకలకు బహిరంగ ప్రదేశాలు, రోడ్లపై ఎటువంటి అనుమతిలేదని జిల్లా ఎస్పీ కంచి శ్రీనివాసరావు స్పష్టం చేశారు. ఆదివారం ఆయన మీడియాకు నిబంధనలను వివరించారు. జిల్లా ప్రజలు నూతన సంవత్సర వేడు కలు పోలీసు నిబంధనలకు అనుగుణంగా ఆరోగ్యకర మైన రీతిలో నిర్వహించుకోవాలని అన్నారు. పోలీసు నిబంధనలు అతిక్రమిస్తే చట్టరీత్యా చర్యలు తీసుకుం టామని హెచ్చరించారు. రాత్రి 10 గంటల తర్వాత పోలీసులు వాహనాల తనిఖీ చేపట్ట నున్నందున అత్యవసరమైతేనే బయ టకు రావాలని ప్రజలకు సూచించారు. అన్ని పోలీస్‌స్టేషన్ల పరిధిలో ముఖ్య మైన జంక్షన్లు, ప్రదేశాలలో పికెట్‌లు ఏర్పాటు చేస్తామన్నారు. డిసెంబర్ 31 రాత్రి యువకులు మద్యం తాగి వాహనాలు నడపడం వలన రోడ్డు ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని, కొంత మంది మద్యం మత్తులో గ్రూప్‌లుగా ఏర్పడి ఘర్షణలకు దిగి శాం తిభద్రతల సమస్యలు తలెత్తే అవకాశం ఉన్నందున వాటిని దృష్టిలో ఉంచుకొని డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్వహి స్తామన్నారు. మద్యం దుకాణాలు, రెస్టారెంట్లు నిర్ణీత సమయంలో మూసివేయాలని కోరారు. బైక్ రేసులు, రాష్ డ్రైవింగ్, ద్విచక్ర వాహనాలకు సైలెన్సర్స్ తీసివేసి అధిక శబ్దాలతో వాహనాలు నడపడంవలన ప్రజాజీవ నానికి భంగంకలిగే అవకాశం ఉన్నందున వాటిని నిషే ధించామన్నారు. వీటిని అతిక్రమిస్తే పోలీసులు చట్టప రంగా చర్యలు తీసుకుంటారని హెచ్చరించారు. ప్రజలందరూ తమ తమ ఇళ్లలోనే వారి కుటుంబ సభ్యులతో వేడుకలు చేసుకోవాలనీ, తల్లిదండ్రులు కూడా వారి పిల్లల పట్ల జాగ్రత్తగా ఉండాలని సూచించారు. నూతన సంవత్సర వేడుకల ప్రజలం దరూ సంతోషంగా నిర్వహించుకో వాలని ఎస్పీ ఆకాంక్షించారు. వేడు కలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వ హించే నిర్వాహకులు లౌడ్ స్పీకర్లు, మ్యూజిక్ సిస్టంలు ఉపయోగించేందుకు తప్పనిసరిగా సంబధిత పోలీస్ అధికారి నుంచి ముందస్తు అనుమతి తీసుకోవాలని కోరారు. న్యూస్ పేపర్లు, మాగజైన్స్, హోర్డింగ్స్‌లలో అశ్లీలత కల్గిన పోస్టర్లు, ప్రకటనలు చేయరాదు అన్నారు. వేడుకలలో అశ్లీల నృత్యాలు, చర్యలు, అశ్లీల సంజ్ఞలు అనుమతించబడవని పేర్కొ న్నారు. అందువలన నిబంధనలను పాటించి పోలీసు లకు సహకరించాలని ప్రజలను కోరారు.

భళా.. బాలోత్సవం

- అట్టహాసంగా ముగిసిన పల్నాడు బాలోత్సవాలు
- పలు రంగాల్లో విద్యార్థులకు పోటీలు
- ఉత్సాహంగా పాల్గొన్న విద్యార్థులు



పల్నాడు బాలోత్సవంలో జానపద నృత్యం చేస్తున్న చిన్నారులు



నరసరావుపేట: అంతరించిపోతున్న దేశ సంస్కృ తి, సాంప్రదాయాలు, కళలకు ఊపిరిపోస్తూ విద్యా ర్థులలో అభ్యుదయ భావాలు రేకెత్తించే బాలోత్స వాలకు ముగింపు లేదని బాలోత్సవాల వ్యవస్థాప కులు, తెలంగాణ రాష్ట్రం కొత్తగూడెం జిల్లా బాలో త్సవాల అధ్యక్షుడు డాక్టర్ వాసిరెడ్డి రమేష్ అన్నారు. పల్నాడు విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో పల్నాడు రోడ్డులోని పీఎన్‌సీ అండ్ కేఆర్ కళాశాల ప్రాంగణంలో శనివారం మొదలైన పల్నాడు బాలో త్సవం ఆదివారం రెండో రోజు ఉత్సాహభరిత వాతావరణంలో కొనసాగింది. బాలోత్సవాల ముగింపు సభలో పల్నాడు బాలోత్సవం కార్యదర్శి కట్టా కోటేశ్వరరావు అధ్యక్షతన నిర్వహించిన సభలో డాక్టర్ వాసిరెడ్డి రమేష్ మాట్లాడుతూ పల్నాడు బాలోత్సవం జాతరను తలపిస్తుంద న్నారు. విద్యార్థులు, విద్యావేత్తలు మూఢ నమ్మ కాలతో కాకుండా శాస్త్రీయ దృక్పథంతో ఆలోచన చేయాలన్నారు. ఈ ఉత్సవాలకు ముగింపు లేదని, ప్రతి ఏడాది రెండు తెలుగు రాష్ట్రాలలో బాలోత్సవాలు నిర్వహిస్తామన్నారు. ప్రముఖ రచ యితలు కాంతారావు, సుబ్బారావుతో పాటు అమ రావతి బాలోత్సవ అధ్యక్షుడు డాక్టర్ రామరాజు మాట్లాడుతూ బాలోత్సవాల ద్వారా పిల్లలలో విశాల దృక్పథం ఏర్పడుతుందని, ఆలోచన విధానం మారుతుందని, స్నేహభావం మెరుగుప డుతుందన్నారు. ఈసందర్భంగా బాలోత్సవాల నిర్వహణకు, అతిథులకు, చిన్నారులకు, వారి తల్లి దండ్రులకు, బంధువులకు భోజన సదుపాయం కోసం రూ.3లక్షల విరాళం అందజేసిన జెట్టి కోటే శ్వరమ్మ, ఆమె కుమార్తె సునీతను పల్నాడు బాలో త్సవ కమిటీ సభ్యులు ఘనంగా సత్కరించించారు.

ఉత్సాహంగా..

రెండవ రోజు పోటీలలో లఘు నాటికలు, జానపద నృత్యం, దేశభక్తి పాటలు, కోలాటం, స్పెల్ బీ, ప్రాజెక్టు పని, రంగవల్లులు, విచిత్ర వేషధారణలు, మెమొరీ టెస్ట్, బెస్ట్ ఫ్రం వేస్ట్, వకృత్వం, కథలు చెప్పడం, బుర్రకథ, తెలుగు పద్యాలు, అభినయ గీతాలు, రైమ్స్, మట్టి బొమ్మలు పోటీలు నిర్వహిం చారు. ఆదివారం సెలవు దినం కావడంతో విద్యా ర్థులతో పాటు తల్లిదండ్రులు, వారి బంధువులు వేలాదిగా తరలి రావడంతో పండుగ వాతావరణం సంతరించుకుంది. బాలోత్సవాల అధ్యక్షుడు చిలకల రాజగోపాల్‌రెడ్డి, కార్యదర్శి కట్టా కోటేశ్వ రరావు, గౌరవ అధ్యక్షుడు ఎం.ఎస్.ఆర్.కె ప్రసాద్, కోశాధికారి కోయా రామారావు, కమిటీ సభ్యులు ఎ.భాగేశ్వరిదేవి, అనుముల లక్ష్మీశ్వరరెడ్డి, పల్నాడు విజ్ఞాన కేంద్రం కమిటీ సభ్యులు కామినేని రామా రావు, షేక్ మస్తాన్‌వలి, ఆంజనేయ నాయక్, డి.శివ కుమారి, ఆంజనేయరాజు పాల్గొన్నారు.



రంగవల్లుల పోటీలో పాల్గొన్న చిన్నారులు, పర్యవేక్షిస్తున్న ఉపాధ్యాయులు



నేటి నుంచి దేహదారుఢ్య పరీక్షలు

నగరంపాలెం: పోలీస్ కానిస్టేబుల్ అభ్యర్థుల దేహదారుఢ్య పరీక్షల నిర్వహణలో ఇబ్బం దులు తలెత్తకుండా కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలని జిల్లా ఎస్పీ సతీష్‌కుమార్ అన్నారు. ఈ నెల 30 నుంచి పోలీస్ పరేడ్ గ్రౌండ్స్‌లో జరగనున్న ఈ పరీక్షల ఏర్పాట్లను ఆదివారం ఆయన పరిశీలించారు. అధికా రులకు పలు సూచనలు చేశారు. కొలమా నాలు తీసే కంప్యూటర్ యంత్రాల పని తీరును పరిశీలించారు. సాంకేతిక సమస్యలు తలెత్తకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. నిర్ణీత సమయానికి అభ్యర్థులు రావాలని సూచించారు. జిల్లా ఏఎస్పీలు జీవీ రమణమూర్తి (పరిపాలన), ఎ.హనుమంతు (ఏఆర్), డీపీఓ ఏవో అద్దంకి వెంకటేశ్వర రావు, ఆర్ఐలు, సిబ్బంది పాల్గొన్నారు.



క్లుప్తంగా

వినుకొండ చేరుకున్న యూటీఎఫ్ స్వర్ణోత్సవ ప్రచార జాత



వినుకొండ(నూజెండ్ల): యూటీఎఫ్ ఆవిర్భవించి 50 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా జనవరి 5,6,7,8 తేదీల్లో కాకినాడలో జరగనున్న రాష్ట్ర మహాసభల ప్రచార జాత వినుకొండకు చేరుకుంది. వితంరాజుపల్లి నుంచి జాతకు యూటీఎఫ్ నాయకులు ఘన స్వాగతం పలికారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎమ్మెల్సీ కేఎస్ లక్ష్మణరావు జెండా ఊపి ప్రారంభించగా పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించడంతో యూటీఎఫ్ చేస్తున్న కృషిని అభినందించారు. యూటీఎఫ్ నాయకులు ఎ.నాగేశ్వరరావు, కె.శ్రీనివాసరెడ్డి, ఎం.మోహన్‌రావు, జేవీడీ నాయక్, ఎం.రవిబాబు, ఆర్.అజయ్‌కుమార్, జిలానీ, పి.ప్రేమకుమార్, డి.వి.లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

కారు – ద్విచక్ర వాహనం ఢీ

ఇద్దరికి తీవ్రగాయాలు



నుజ్జునుజ్జయిన కారు



గాయపడిన మహేష్ శర్మ

వెల్దుర్తి: కారు – ద్విచక్రవాహనం ఢీకొనటంతో ఇద్దరు వ్యక్తులకు గాయాలైన సంఘటన ఆదివారం జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. వెల్దుర్తి గ్రామానికి చెందిన అలవాల శ్రీనివాసరెడ్డి తన తల్లిని పొలంలో వదిలిపెట్టి బైక్‌పై తిరిగి 565 హైవే పై నుంచి ఉప్పలపాడు వెళ్తుండగా మాచర్లకు చెందిన గంద్రకోట మహేష్‌శర్మ కారులో శిరిగిరిపాడు ఆంజనేయ స్వామి దేవాలయానికి వెళ్లి మాచర్లకు తిరిగి వస్తున్నాడు.. ఈక్రమంలో వెల్దుర్తి పెట్రోల్ బంకు వద్ద ముందు వెళ్తున్న ద్విచక్ర వాహనాన్ని కారుతో ఢీ కొట్టాడు. ఘటనలో ద్విచక్ర వాహనంపై ప్రయాణిస్తున్న అలవాల శ్రీనివాసరెడ్డికి కాలు విరగ్గా, కారు యజమానికి గాయాలయ్యాయి. వీరిరువురిని మాచర్ల ప్రభుత్వాసుపత్రికి తరలించగా ప్రథమ చికిత్స అనంతరం ప్రైవేటు వైద్యశాలకు తరలించారు. విషయం తెలుసుకున్న ఎస్‌ఐ సమందర్ వలి సంఘటనా స్థలానికి చేరుకొని కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

పురుగుమందు తాగి రైతు ఆత్మహత్య



మృతి చెందిన రైతు పుల్లారావు

విజయపురిసౌత్: పురుగుమందు తాగి రైతు ఆత్మహత్య చేసుకున్న సంఘటన పల్నాడు జిల్లా మాచర్ల మండలం పశువేముల గ్రామంలో ఆదివారం చోటుచేసుకుంది. మృతుడి కుటుంబసభ్యులు తెలిపిన వివరాల ప్రకారం...పశువేముల గ్రామానికి చెందిన పేరువాల పుల్లారావు (32) తన మూడు ఎకరాల్లో పత్తి వేశాడు. పెట్టిన పెట్టుబడి రాక అప్పుల్లో కూరుకుపోవడంతో పురుగుమందు తాగాడు. బాధితుడు పుల్లారావును మాచర్ల ప్రైవేటు ఆసుపత్రిలో చేర్పించి చికిత్స అందించారు. పుల్లారావు చికిత్స పొందుతూ మృతి చెందారు. మృతునికి భార్య, ఇద్దరు కుమార్తెలు, ఒక కుమారుడు ఉన్నారు.

సమాజాన్ని మేల్కొలిపేలా నాటికలు

పెదకాకాని: మానవత్వం అంతర్లీనంగా ఉన్నప్పుడే మంచి సమాజం ఏర్పడుతుందని రచయిత, బంగారు నంది గ్రహీత పిన్నమనేని మృత్యుంజయరావు అన్నారు. గుంటూరు జిల్లా పెదకాకాని మండలం తక్కెళ్ళపాడు గ్రామంలో గత మూడు రోజులుగా ప్రదర్శిస్తున్న ఆహ్వాన నాటికల పోటీలు ఆదివారం ముగిశాయి. సమాజాన్ని మేల్కొలిపేలా ఇవి సాగాయి. గ్రామానికి చెందిన డాక్టర్ కాసరనేని సదాశివరావు కళాపరిషత్ ఆధ్వర్యంలో లలిత కళానికేతన్ వారి నిర్వహణలో 14వ జాతీయ స్థాయి ఆహ్వాన నాటికల పోటీల్లో కళాకారులు నిత్యం సమాజంలో జరుగుతున్న పరిణామాలను కళ్లకు కట్టినట్లుగా ప్రదర్శించారు. చివరిరోజైన ఆదివారం సాయంత్రం 6 గంటలకు రసఝురి పొన్నూరు వారి గురితప్పిన వేట నాటిక ప్రదర్శించారు. దర్శకుడు వైఎస్ కృష్ణేశ్వరరావు ప్రేక్షకులను ఆలోచింపజేశారు. అనిత పబ్లిక్ స్కూల్ వారి సత్యపాలన నాటికలోని పాత్రలకు దర్శకుడు జరుగుల విద్యార్థులను తీర్చిదిద్ది, జీవం పోశారు. శ్రీచైతన్య కళాస్రవంతి విశాఖపట్నం వారి అ–సత్యం నాటిక ప్రదర్శించారు. మనిషి హృదయంలోనే అన్నీ ఉంటాయని దర్శకుడు బాలాజీ నాయక్ తెలిపారు. తక్కెళ్ళపాడు సాయి చైతన్య స్కూల్ వారి పెళ్ళిసందడి హాస్య నాటికతో చిన్నారులు కడుపుబ్బ నవ్వించారు. జరుగుల దర్శకత్వంలో ఇది ప్రదర్శితమైంది. చివరిగా లలిత కళానికేతన్ తక్కెళ్ళపాడు వారి ప్రత్యేక ప్రదర్శన బొచ్చుబాబా నాటిక అప్పసాని నాగమల్లేశ్వరరావు దర్శకత్వంలో ప్రదర్శించారు. కళాపరిషత్‌లను, కళాకారులను ప్రోత్సహించాలనే వినూత్న ఆలోచన అభినందనీయమని ప్రముఖ కళాకారుడు, విశ్రాంత ఉపాధ్యాయుడు నల్లమల అమర్నాథ్ అన్నారు. రోజూ బాలలతో రెండు పరిషత్ నాటిక ప్రదర్శనలు ఉండేలా రూపొందించిన ప్రణాళిక అభినందనీయం అన్నారు.



'సత్యపాలన' నాటికలోని ఓ సన్నివేశం



రసఝురి పొన్నూరు వారి గురి తప్పిన వేట నాటికలోని ఓ సన్నివేశం

గురుకుల విద్యార్థుల ఆత్మీయ కలయిక



నాటి గురువులను సత్కరిస్తున్న పూర్వ విద్యార్థులు

తాడికొండ: తాడికొండ ఏపీ గురుకుల పాఠశాలలో 1999వ సంవత్సరంలో 10వ తరగతి చదివిన విద్యార్థులు ఆత్మీయ సమావేశం ఘనంగా జరిగింది. పిల్లాపాపలతో పాఠశాలకు చేరుకున్న నాటి విద్యార్థులు తమ తోటి వారిని ఆప్యాయంగా పలకరించారు. నాటి స్మృతులు నెమరువేసుకున్నారు. తరగతి గదులలో కలియదిరిగి నాడు చదివిన తీరు, ఇతర విశేషాలను కుటుంబసభ్యులకు చూపించి సంతోష పడ్డారు. నాటి క్రమశిక్షణ కలిగిన ఉపాధ్యాయులతో ఉన్న అనుబంధాన్ని సభా పూర్వకంగా వివరించారు. వారు నేర్పిన విద్యాబుద్ధులే నేడు తమను ఉన్నత శిఖరాలకు చేర్చాయని సంతోషం వ్యక్తం చేశారు. తమ జీవితాలకు పునాదులు వేసిన పాఠశాల అభివృద్ధికి తమవంతుగా సహాయ, సహకారాలు అందిస్తామని తెలిపారు. అనంతరం నాటి గురువులు, సిబ్బందిని ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో కడప మున్సిపల్ అదనపు కమిషనర్ కె.రాకేష్, ఏపీఆర్ఈఐఎస్ ఎస్ఈ రమణ, కేఆర్ దేశాయ్, రవికుమార్, ప్రభాకరరావు, వెంకటేశ్వర్లు, ప్రిన్సిపల్ ఎం.జోగారావు, సిబ్బంది, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఘనంగా శారద శత జయంతి వేడుకలు



తెనాలి: ప్రఖ్యాత తెలుగు రచయిత, తెనాలికి చెందిన శారద (ఎస్.నటరాజన్) శత జయంతి వేడుకలు ఆయన జన్మస్థలమైన తమిళనాడు రాష్ట్రంలోని పుదుక్కోట్టైలో ఆదివారం రాత్రి ఘనంగా జరిగాయి. శారద జీవితంపై తెనాలికి చెందిన విహారి రచించిన పుస్తక తమిళ అనువాదాన్ని ఆ వేదికపై ఆవిష్కరించారు. గుంటూరుకు చెందిన అభ్యుదయ రచయితల సంఘం (అరసం) అఖిల భారత అధ్యక్షుడు పెనుగొండ లక్ష్మీనారాయణ, అరసం తమిళనాడు అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు గంగ, డాక్టర్ ఆరం, అరసం జాతీయ కార్యదర్శి, ఆంధ్రప్రదేశ్ అరసం ప్రధాన కార్యదర్శి వల్లూరు శివప్రసాద్, టీఎస్ నటరాజన్, తమిళ అనువాదకురాలు రాజ్యలక్ష్మి కోదండం పాల్గొన్నారు. శారద రచనలను ఆంధ్రప్రదేశ్ అరసం పునర్ముద్రించిన విషయం తెలిసిందే.

సీఆర్‌డీఏ అధికారుల తీరుపై రైతుల ఆగ్రహం

తాడేపల్లి రూరల్: ఉండవల్లిలో కొండవీటి వాగు ఆధునికీకరణ కోసం సీఆర్‌డీఏ అధికారులు గుట్టుచప్పుడు కాకుండా మార్కింగ్ ఇవ్వడంపై ఆగ్రహం వ్యక్తమవుతోంది. బాధిత రైతులు ఆదివారం ఉండవల్లిలో దీనిపై సమావేశం నిర్వహించారు. గుంటూరు జిల్లా రైతు సంఘం అధ్యక్షుడు జొన్న శివశంకరరావు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ.. రైతులకు సమాచారం ఇవ్వకుండా అధికారులు మార్కింగ్ చేయడం దారుణమని తెలిపారు. నష్టపరిహారం విషయాన్ని అధికారులు స్పష్టం చేయలేదని, గ్రామ సభలను నిర్వహించి అభిప్రాయాలు సేకరించలేదన్నారు. బలవంతంగా రైతుల భూములు లాక్కుంటే సహించేది లేదని స్పష్టం చేశారు. రైతు సంఘం ఆధ్వర్యంలో పోరాటం నిర్వహిస్తామని, జనవరి 2వ తేదీన సీఆర్‌డీఏ అధికారులను కలిసి వినతి పత్రం అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాజధాని రైతు సంఘం అధ్యక్షుడు ఈశ్వర్ రెడ్డి, రైతులు మున్నంగి శ్రీధర్ రెడ్డి, కనకయ్య, బక్కిరెడ్డి, రంగారెడ్డి, శంకర్,శివరామిరెడ్డి, శివయ్య తదితరులు పాల్గొన్నారు.

ఆలివ్ రిడ్లే తాబేళ్ల మృతిపై ఆందోళన

కలుషిత సముద్రపు నీరు, మరబోట్లే కారణం



ఒడ్డుకు కొట్టుకొచ్చిన తాబేలు కళేబరం

చినగంజాం: సముద్ర పర్యావరణానికి నేస్తంగా భావించే సముద్ర తాబేళ్లు మానవ తప్పిదం కారణంగా మృత్యువాత పడుతున్నాయి. బాపట్ల జిల్లా సముద్ర తీర గ్రామాల వెంబడి ఆలీవ్ రిడ్లే తాబేళ్ల కళేబరాలు అధిక సంఖ్యలో చేరుతున్నాయి. సూర్యలంక నుంచి మొదలుకొని చినగంజాం మండలంలోని ఏటిమొగ వరకు ప్రతి ఏడాది 150–200 వరకు ఈ తాబేళ్లు చనిపోతుంటాయి. చినగంజాం మండలంలోని సముద్ర తీరానికి రెండు రోజుల్లో 14కుపైగా కళేబరాలు కొట్టుకొచ్చాయి. మోటుపల్లి, పల్లెపాలెం తీరంలో రెండు రోజులుగా కళేబరాలు కొట్టుకొని వస్తున్నాయి. జంతు ప్రేమికులు, సముద్ర తీర సందర్శకులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. సముద్ర పర్యావరణ రక్షణకు తాబేళ్లు ఎంతగానో దోహదపడుతున్నాయి. ప్రతికూల పరిస్థితులలో ఆ జాతి మనుగడ ప్రశ్నార్థకంగా మారింది. శీతాకాలంలో ఆడ తాబేళ్లు సముద్రంలో కిలో మీటర్లు దూరం ప్రయాణించి తీరానికి చేరే ప్రయత్నం చేస్తాయి. అనువైన చోట గుడ్లు పెట్టేందుకు స్థలం ఎంపిక చేసుకుంటాయి. నవంబర్ నుంచి మే నెల వరకు ఎక్కువగా వస్తుంటాయి. ఆడ తాబేళ్లు తీరంలో రాత్రిళ్లు జన సంచారం లేని సమయంలో ఎక్కువగా కనిపిస్తాయి. లోతైన గుంతలను తవ్వి వాటిలో 100 నుంచి 150 వరకు గుడ్లను పెట్టి వెళ్లిపోతాయి. ఏప్రిల్, మే ప్రాంతంలో గుడ్ల నుంచి పిల్లలులు బయటకు వచ్చి సముద్రంలోనికి చేరుతాయి. కలుషిత సముద్రపు నీరు, ఆధునిక మరబోట్లు తాకిడి తాబేళ్ల పాలిట మృత్యుపాశం అవుతోంది. తమిళనాడులోని కడలూరుకు చెందిన డబుల్ మరబోట్లకు ఉండే ఫ్యాన్‌లు కారణంగా అవి గాయాలపాలై ప్రాణాలను కోల్పోతున్నాయి. తాబేళ్లు చిక్కినా వల నుంచి తప్పించి నీటిలో వదలి వేస్తామని స్థానిక మత్స్యకారులు అంటున్నారు.

రవికుమార్‌కు భారత కళారత్న పురస్కారం



పురస్కారం అందుకుంటున్న బెజగం రవికుమార్

సత్తెనపల్లి: పల్నాడు జిల్లా సత్తెనపల్లికి చెందిన పౌరాణిక కళాకారుడు బెజగం రవికుమార్‌కు భారత కళారత్న జాతీయ గౌరవ పురస్కారం ప్రదానం చేశారు. ఖమ్మం జిల్లా ముదిగొండ గ్రామం వీఎస్ ఫంక్షన్ హాల్ వేదికపై ఆదివారం పుడమి సాహితీ వేదిక 6వ వార్షికోత్సవం సందర్భంగా రెండు తెలుగు రాష్ట్రాల స్థాయిలో వివిధ రంగాల్లో సాహిత్యం, కళలు, విద్యా, వైద్యం, పర్యావరణ పరిరక్షణ, కవిత్వం, గాయక రంగాలలో ప్రావీణ్యం పొందిన వారికీ భారత విద్యారత్న, భారత కళారత్న, సాహితీ సేవారత్న పురస్కారాలు ప్రదానం చేశారు. దీనిలో భాగంగా పల్నాడు జిల్లా సత్తెనపల్లి పట్టణానికి చెందిన వర్ధమాన పౌరాణిక కళాకారుడు బెజగం రవికుమార్‌కి పౌరాణిక రంగంలో భారత కళారత్న గౌరవ జాతీయ పురస్కారం ప్రదానం చేశారు. రవికుమార్‌కు పురస్కారంతో పాటు పూలమాలలు, దుశ్శాలువ, జ్ఞాపిక, ప్రశంస పత్రం అందించారు. ఈ సందర్భంగా రవికుమార్‌ను పుడమి సాహితి సంస్థ అధ్యక్షుడు బాలిరెడ్డి అభినందించారు. పురస్కారం అందుకున్న రవికుమార్‌కు సత్తెనపల్లిలోని వివిధ కళా సంస్థల బాధ్యులు, మిత్రులు, శ్రేయోభిలాషులు అభినందించారు.

జిల్లా వ్యాయామ ఉపాధ్యాయుల అసోసియేషన్ నూతన కార్యవర్గం



వ్యాయామ ఉపాధ్యాయుల అసోసియేషన్ నూతన కమిటీ సభ్యులు

నరసరావుపేట రూరల్: జిల్లా వ్యాయామ ఉపాధ్యాయుల అసోసియేషన్ నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. స్థానిక మున్సిపల్ బాలుర ఉన్నత పాఠశాలలో ఆదివారం అసోసియేషన్ కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో 2025–27 సంవత్సరాలకు నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కమిటీ గౌరవ అధ్యక్షునిగా పి.పాల్ సుధాకర్, అధ్యక్షుడిగా బీఐ స్వర్ణరాజు, కార్యదర్శిగా పి.ఖాదర్‌మస్తాన్, కోశాధికారిగా సిహెచ్ చినరత్తయ్య, హెడ్‌క్వార్టర్స్ కార్యదర్శిగా వై.సైదయ్య, పీఈటీ ప్రతినిధిగా జె.శ్రీకాంత్, మహిళా ప్రతినిధిగా వి.పద్మావతి, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులుగా కె.రాజేష్, పి.హృదయరాజులు ఎన్నికయ్యారు. సమావేశంలో జోనల్ ఆటల పోటీలు, ఎయిడెడ్ పాఠశాలల్లో పనిచేస్తున్న పీఈటీల పదోన్నతులపై చర్చించారు. నూతక కమిటీ సభ్యులను వ్యాయామ ఉపాధ్యాయులు అభినందించారు.

1న నిదానంపాటి అమ్మవారి ఆలయ వార్షికోత్సవం

హాజరుకానున్న ప్రముఖ పీఠాధిపతులు

విప్పర్ల(క్రోసూరు): మండలంలోని విప్పర్ల గ్రామంలో వేంచేసి ఉన్న నిదానంపాటి పత్తిచెట్ల శ్రీలక్ష్మీ అమ్మవారి 18వ వారికోత్సవం జనవరి 1వ తేదీన జరుగుతుందని దేవస్థానం అధ్యక్షుడు వీరంకి వీరబాబుస్వామి ఆదివారం తెలిపారు. ఈ కార్యక్రమానికి ప్రముఖ పీఠాధిపతులు జ్యోతిర్మఠ్ పీఠాధిపతి, ఉత్తరాఖండ్, శ్రీరామజన్మభూమి ట్రస్ట్ సభ్యులు, వాసుదేవానంద సర్వతీజీ మహారాజ్ , శంకరదేవ్‌జీ మహారాజ్, బ్రహ్మానంద సరస్వతీజీ మహారాజ్, హిందూ ధర్మ పరిరక్షుడు తాళ్లాయపాలెంక్షేత్రంశివస్వామిజీ, రాష్ట్రసాధు సందర్శన సమితి జాతీయ అధ్యక్షుడు భారతీస్వామిజీ హాజరువుతున్నట్లు తెలిపారు. భక్తులు విశేషంగా పాల్గొని అమ్మవారి ఆశీస్సులు, పీఠాధిపతుల ఆశీస్సులు పొందాలని కోరారు. అనంతరం గొప్ప అన్నదాన కార్యక్రమాలు, సాంస్కృతిక కళప్రదర్శనలు, జరుగుతాయని వివరించారు. పీఠాధిపతులు రాక సందర్భంగా పోలీసు బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్లు ఎస్‌ఐ నాగేంద్రబాబు తెలిపారు.

కాంట్రాక్టు అధ్యాపకులను రెగ్యులరైజ్ చేయాలి

రెగ్యులరైజేషన్ సాధన సంయుక్త కార్యాచరణ కమిటీ ప్రతినిధులు



రెగ్యులరైజ్ చేయాలని నినాదాలు చేస్తున్న ఉమ్మడి గుంటూరు జిల్లా జేఏసీ ప్రతినిధులు

గుంటూరు ఎడ్యుకేషన్: రాష్ట్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో పని చేస్తున్న కాంట్రాక్టు అధ్యాపకులను రెగ్యులరైజ్ చేయాలని ఏపీ కాంట్రాక్టు అధ్యాపకుల రెగ్యులరైజేషన్ సాధన సంయుక్త కార్యాచరణ కమిటీ ప్రతినిధులు డిమాండ్ చేశారు. ఆదివారం సాంబశివపేటలోని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో సమావేశమైన కాంట్రాక్టు అధ్యాపకులు రాష్ట్ర జేఏసీ పిలుపు మేరకు ఉమ్మడి గుంటూరు జిల్లా కార్యవర్గంతోపాటు రాష్ట్ర కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు. ఉమ్మడి గుంటూరు జిల్లా జేఏసీ చైర్మన్‌గా ఎన్నికైన బెల్లంకొండ ప్రభుత్వ జూనియర్ కళాశాల అధ్యాపకుడు వై.రమేష్‌బాబు మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా 405 ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో పనిచేస్తున్న 3,618 మంది కాంట్రాక్టు అధ్యాపకులను రెగ్యులరైజ్ చేయాలని డిమాండ్ చేశారు. ఇందులో భాగంగా అధ్యాపకుల రెగ్యులరైజ్ డిమాండ్‌తో ఉద్యమాన్ని ముందుకు తీసుకెళ్లేందుకు జిల్లాల వారీగా జేఏసీ కమిటీలను ఏర్పాటు చేస్తున్నామని పేర్కొన్నారు. ఉమ్మడి గుంటూరు జిల్లా జేఏసీ కో–చైర్మన్‌గా పి.శ్రీరాములు (మాచర్ల), వైస్ చైర్మన్‌గా ఎన్వీ రమణ(గురజాల), కోశాధికారిగా కె.సుధీర్ (దుర్గి), కార్యదర్శిగా కె.జయశ్రీ (కావూరు), కార్యనిర్వాహక కార్యదర్శులుగా వి.బాలునాయక్ (బెల్లంకొండ), కె.ఉమా మహేష్ (వినుకొండ), కె.రమేష్‌బాబు (గురజాల), జె.బద్యానాయక్ (గురజాల), కో–ఆర్డినేటర్లుగా ఎం.అభయ ప్రదాంబ (గుంటూరు), ఎండీ ప్రవీణ్ సుల్తానా (గుంటూరు), జి.హర్షిత (దుర్గి), మహిళా కార్యదర్శిగా కావూరుకు చెందిన ఎం.నాగలక్ష్మితో పాటు రాష్ట్ర కార్యనిర్వాహక సభ్యులుగా టి. శ్రీనివాస్ (గురజాల), ఎం.బాలయ్య (కావూరు), ఏ.భార్గవి (గుంటూరు), వి.శివన్నారాయణ (అచ్చంపేట) ఎన్నికయ్యారు.

పీడీఎఫ్ అభ్యర్థి కేఎస్ లక్ష్మణరావును గెలిపించుకోవాలి



లక్ష్మణరావుకు సంఘీభావం ప్రకటిస్తున్న ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక, ప్రజా సంఘాల నాయకులు

గుంటూరు ఎడ్యుకేషన్: వచ్చే ఏడాది మార్చిలో జరగనున్న కృష్ణా–గుంటూరు శాసనమండలి పట్టభద్రుల నియోజకవర్గ ఎన్నికల్లో పీడీఎఫ్ అభ్యర్థి కేఎస్ లక్ష్మణరావును మరోసారి ఎమ్మెల్సీగా గెలిపించుకోవాలని ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్, ప్రజా సంఘాల నాయకులు తీర్మానించారు. ఆదివారం మెడికల్ కళాశాల వద్ద ఉన్న ఎన్జీవో కల్యాణ మండపంలో కేఎస్ లక్ష్మణరావు గెలుపు కోరుతూ ఆత్మీయ సమావేశాన్ని నిర్వహించారు. కేఎస్ లక్ష్మణరావు మాట్లాడుతూ 2007లో శాసనమండలిని పునరుద్ధరించిన తరువాత 17 ఏళ్లలో 14 మంది ప్రోగ్రెసివ్ డెమోక్రటిక్ ఫ్రంట్ (పీడీఎఫ్) పక్షాన ఎమ్మెల్సీలుగా గెలుపొంది నిర్మాణాత్మక ప్రతిపక్షంగా వ్యవహరించారని చెప్పారు. ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్లతోపాటు నిరుద్యోగులు, రైతులు, కౌలు రైతులు, కార్మికులు, విద్యార్థులు తదితర అన్ని వర్గాల సమస్యలపై శాసనమండలి వేదికగా పనిచేశానని చెప్పారు. రాజ్యాంగ విలువలకు కట్టుబడి నిజాయితీగా పనిచేశామని చెప్పారు. యూటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు నక్కా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ విద్యారంగ పరిరక్షణ, ఉపాధ్యాయ ప్రయోజనాల కోసం పీడీఎఫ్ పనిచేస్తోందని తెలిపారు. ప్రైవేటు ఉపాధ్యాయ సంఘం నాయకుడు ఎన్.నాగయ్య మాట్లాడుతూ ప్రైవేటు ఉపాధ్యాయుల ప్రయోజనాల కోసం లక్ష్మణరావు పనిచేస్తారని చెప్పారు. ఎల్ఐసీ ఉద్యోగుల సంఘ నాయకుడు వీవీకే సురేష్ మాట్లాడుతూ ఎల్ఐసీ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా జరిగిన ఉద్యమాలను లక్ష్మణరావు బలపరిచారని తెలిపారు. కాంట్రాక్టు అధ్యాపకుల సంఘ నాయకురాలు రత్న, మోడల్ స్కూల్స్ యూనియన్ నాయకులు హేమలత, సీఐటీయూ నాయకులు లక్ష్మయ్య, యూనివర్సిటీ యూనియన్ నాయకులు భానుప్రసాద్, ఎల్ఐసీ ఏజెంట్స్ యూనియన్ నాయకులు గాంధీ మోహన్‌రావు, పోస్టల్ యూనియన్ నాయకులు రామకృష్ణ, అవగాహన సంస్థ కార్యదర్శి కొండా శివరామిరెడ్డి, ఆవాజ్ నాయకులు చిష్టీ, గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగ సంఘాల నాయకురాలు ధనలక్ష్మి, పాలిటెక్నిక్ అధ్యాపక సంఘ నాయకురాలు స్వాతి తదితరులు ప్రసంగించారు.

ప్రాణం తీసిన వివాహేతర సంబంధం?

నంబూరు మహిళ హత్య కేసులో వెలుగులోకి పలు విషయాలు



చిన్నారితో షేక్ మల్లిక, ప్రేమ్‌కుమార్ (ఫైల్)

పెదకాకాని: వివాహేతర సంబంధం కారణంగానే నంబూరులో మహిళ హత్యకు గురైనట్లు తెలిసింది. స్థానికుల ద్వారా సేకరించిన విశ్వసనీయ సమాచారం మేరకు... పెదకాకాని మండలం నంబూరు గ్రామంలో శనివారం రాత్రి అనుమానాస్పద స్థితిలో చనిపోయిన షేక్ మల్లికది హత్యేనని నిర్ధారణ అయింది. నంబూరుకు చెందిన షేక్ మల్లికను పది ఏళ్ల కిందట అదే గ్రామానికి చెందిన షేక్ అక్బర్‌కు ఇచ్చి వివాహం చేశారు. వారికి పాప, బాబు సంతానం. మల్లిక ప్రవర్తనపై భర్తకు అనుమానం రావడంతో పిల్లలు పుట్టిన కొద్ది రోజులకే గొడవలు జరిగాయి. దీంతో ఆమె భర్త నుంచి విడిపోయింది. తరువాత గ్రామానికి చెందిన ప్రేమ్‌కుమార్‌ను వివాహం చేసుకుంది. వీరు కొంతకాలంపాటు గుంటూరులో కాపురం పెట్టారు. ఆ సమయంలో బంగారం వ్యాపారం చేసే రెహమాన్‌తో ఆమెకు వివాహేతర సంబంధం ఏర్పడింది. మల్లికకు సంతానం కలగకుండా ఆపరేషన్ అయింది. దీంతో సుమారు రూ.5 లక్షలు ఖర్చు చేసి మల్లిక దంపతులు పెంచుకునేందుకు పాపను కూడా రెహమాన్ తీసుకొచ్చి ఇచ్చినట్లు తెలిసింది. ఇటీవల దంపతులు నంబూరుకు కాపురం మార్చారు. అప్పటి నుంచి రెహమాన్‌కు ఆమె దూరంగా ఉంటోంది. స్థానిక యువకుడితో వివాహేతర సంబంధం కారణమని రెహమాన్ గుర్తించాడు. దీంతో శనివారం ఆమెను హత్య చేసేందుకు ఇద్దర్ని నంబూరు పంపాడు. మల్లిక విషయాలను మరొక మహిళ ఫోన్ ద్వారా రెహమాన్‌కు చేరవేస్తూ వచ్చింది. ప్లాన్ ప్రకారం ముఖానికి మాస్కులు ధరించిన ఆ ఇద్దరు వ్యక్తులు ఆమెను హతమార్చి తిరిగి వెళ్లిపోయినట్లు తెలిసింది. దీనిపై పెదకాకాని సీఐ టి.పి. నారాయణ స్వామి మాట్లాడుతూ కేసు దర్యాప్తులో ఉందని, పూర్తి వివరాలు త్వరలో వెల్లడిస్తామన్నారు.

గిరిజనులంతా ఐకమత్యంతో హక్కుల కోసం పోరాడాలి

- రిటైర్డ్ ఐఏఎస్ మాటా రామారావు
- గిరిజన ఉద్యోగుల సంఘం డైమండ్ జూబ్లీ వేడుకలు



సమావేశానికి హాజరైన సంఘం ముఖ్యనేతలు

గుంటూరు మెడికల్: గిరిజనులంతా ఐక్యమత్యంతో ముందుకు సాగాలని, న్యాయమైన తమ హక్కుల కోసం సంఘటితంగా పోరాడాలని రిటైర్డ్ ఐఏఎస్ అధికారి మాటా రామారావు సూచించారు. ఆదివారం గుంటూరులోని ఆంధ్రప్రదేశ్ పెన్షనర్స్ అసోసియేషన్ మీటింగ్ హాలులో అఖిలభారత గిరిజన ఉద్యోగుల సంఘం డైమండ్ జూబ్లీ సెలబ్రేషన్స్, గుంటూరు జిల్లా అఖిల భారత గిరిజన ఉద్యోగుల సంఘం సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాట రామారావు, డెప్యూటీ కలెక్టర్ కె.రాములు నాయక్ హాజరయ్యారు. కార్యక్రమానికి గుంటూరు జిల్లా అఖిలభారత గిరిజన ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు మేడా శ్రీనివాసరావు అధ్యక్షత వహించారు. రిటైర్డ్ ఐఆర్ఎస్ అధికారి బాణావత్ చిన్న స్వామినాయక్ మాట్లాడుతూ గిరిజనులు విద్యకు మొదటి ప్రాధాన్యతను ఇవ్వాలని, విద్యా ద్వారా మనకు సమస్తం లభిస్తాయని చెప్పారు. రిటైర్డ్ అడిషనల్ ఎస్పీ మొగిలి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ గిరిజన ఉద్యోగులు తమకు రూల్ ఆఫ్ రిజర్వేషన్స్ ప్రకారం ఉద్యోగ నియమకాలు, ప్రమోషన్స్ విషయంలో తగినంత అవగాహనను కలిగి ఉండాలన్నారు. సంఘం జాతీయ అధ్యక్షుడు పి.వి.రమణ మాట్లాడుతూ 1964 సంవత్సరంలో కుంభ రంగారావు ఆధ్వర్యంలో ఏర్పడిన ఈ సంఘం అంచలంచలుగా ఎదుగుతూ నేడు డైమండ్ జూబ్లీ సెలబ్రేషన్స్ జరుపుకుంటున్నట్లు వెల్లడించారు. సంఘం అభివృద్ధికి పాటుపడిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. జాతీయ కమిటీ ప్రధాన కార్యదర్శి హరిరామ్ నాయక్ మాట్లాడుతూ రాష్ట్రంలోని అన్ని జిల్లాలలో అఖిలభారత గిరిజన ఉద్యోగుల సంఘం విభాగాలు పని చేస్తున్నాయని చెప్పారు. ఎక్కువమంది సభ్యులను సభ్యత్వం ఇచ్చి సంఘాన్ని బలోపేతం చేయాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు. జాతీయ కమిటీ ఉపాధ్యక్షుడు డాక్టర్ భూక్యా లక్ష్మానాయక్ మాట్లాడుతూ గుంటూరు జిల్లా నూతన కార్యవర్గం ఏర్పాటు విషయం గురించి, తీసుకోవలసిన బాధ్యతల గురించి వివరించారు. గుంటూరు జిల్లా సంఘం అధ్యక్షులు మేడా శ్రీనివాసరావు, రాష్ట్ర కమిటీ జాయింట్ సెక్రెటరీ మొగిలి శ్రీనివాసరావు మాట్లాడారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కమిటీ నాయకులు బాలు నాయక్ భూక్య, దినారి ప్రభాకర్, రాష్ట్ర కమిటీ ఉపాధ్యక్షులు ఇండ్ల సాంబశివరావు, రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఉయ్యాల శ్యాం వరప్రసాద్, రాష్ట్ర కమిటీ కోఆర్డినేటర్స్ డాక్టర్ బాలాజీనాయక్ బానోత్, రాష్ట్ర కమిటీ మాజీ అధ్యక్షుడు పేరం పవన్‌కుమార్, గుంటూరు జిల్లా కమిటీ ప్రధాన కార్యదర్శి మూడవత్ కోటేశ్వరరావు నాయక్, కోశాధికారి పాలపర్తి శ్రీనివాస్‌రావు, దేవరకొండ వెంకటేశ్వర్లు, కాంద్ర కొండ కోటయ్య తదితరులు పాల్గొన్నారు.

జాతీయ పికిల్‌బాల్ పోటీలకు ఏడుగురు ఎంపిక



గుంటూరు వెస్ట్(క్రీడలు) ఒడిశాలోని భువనేశ్వర్‌లో జనవరి 3 నుంచి 5 వరకు జరగనున్న జాతీయ స్థాయి పికిల్ బాల్ పోటీలకు వివివి హెల్త్ క్లబ్ నుంచి ఏడుగురు క్రీడాకారులు ఎంపికయ్యారని క్లబ్ డైరెక్టర్ కె.అరుణ్‌కుమార్ ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. తమ క్లబ్‌లో సాధన చేస్తున్న పి.ఆనంద్‌కుమార్, కె.అరుణ్‌కుమార్, ఎం.భరత్‌కుమార్, నాగరాజు, పి.సూర్య ఆకాష్, చరణ్, మన్సూర్ వలిలు రాష్ట్ర పోటీల్లో చూపిన ప్రతిభ ఆధారంగా ఎంపికయ్యారన్నారు. క్లబ్‌లో ఎంపికైన క్రీడాకారులను ఏపీ పికిల్ బాల్ సంఘం రాష్ట్ర కార్యదర్శి ఎన్.శ్రీధర్, కోచ్ జీవీఎస్ ప్రసాద్, న్యాయవాది చిగురుపాటి రవీంద్రబాబులు అభినందించామని తెలిపారు.